# అనామకుడు

పార్కులోని రేడియో చక్కని సంగీతాన్ని శ్రోతలకు అందిస్తున్నాది.. మెల్లగా వీస్తూన్న గాలి శరీరానికి హాయిని కలిగిస్తున్నాది ... ఆనందంతో పాట వింటున్నాను...

ప్రక్కను ఓ పెద్దనవ్వు...

ఏమిటా అని చూపు మరలించేను ... మాసిన గెడ్డాం... బక్క చిక్కిన శరీరం ... చిరిగి పీలికలు వేలాడుతూన్న దుస్తులు ధరించిన వ్యక్తి... ఎర్రబడ్డ తిన నేత్రాలను నావేపే త్రిప్పి చూస్తున్నాడు...

ఆ వ్యక్తిని నేనెక్కడో చూసినట్టు జ్ఞాపకం వుంది. కాని సరిగ్గా గుర్తుకు రాలేదు. అతని వేపే చూస్తూ అలానే కూర్చున్నా...

ఒక్కక్షణం నిశ్శబ్దం...

అగ్నిగోళాలలాటి ఆ రెండు నేత్రాలు నావేపే చూస్తూ ఏమిటో చెపుతున్నాయి ... కాని నాకా భాష అర్థంకాకుండా వుంది... అతను మళ్ళీ ఓ పెద్దనవ్వు నవ్వి యీలా ప్రారంభించేను...

"నేనెవరో తెలుసుకోవాలని మహా తాపత్రయపడుతున్నావ్ ... ఆసంగతి నాకు తెలుసు... విశ్వం యెందుకిలా తయారయేడో, నువ్వు నేనూ వుంటున్న యీసమాజానికి తెలుసు... మనయిద్దరికీ మాత్రం తెలియదు..."

అంటూ జేబులోంచి ఓ చుట్ట తీసి అంటించి నిమీలిత నేత్రాలతో ఆలోచిస్తూ చిరుమేఘాలను సృష్టిస్తున్నాడు...

సమాజ సాంద్రానికి భయపడి దూరంగా పోదామనుకుని దారితప్పి సమాజంలోనే పడ్డాడు. ఆవ్యథే ముఖంలో స్పష్టంగా కనిపిస్తున్నాది అనుకున్నా...

అతడు ప్రారంభించేడు...

"నేను వ్యాపారం మానేసేను ... ఎందుకు మానేసేనో చెప్తావిను... బూర్జువా జాతుల నిరంకుశ చర్యలను అణవొగ్గలేక నే వ్యాపారం మానేసేను... నాతోడి వాళ్ళంతా లక్షాధికారులయేరంటే అది ప్రజలను గుంజి అధికారులకు లంచాలు యివ్వటము చేతనే జరిగింది... లేకపోతే నాలా అనామకులైవుండవలసిందే..."

అంటూ నావైపు చూసేడు...

స్వార్థమనే రొంపిలో దిగబడిన సమాజమూ, ధనమదాంధులకు స్థానమిస్తూ నిర్ధనులను దూరంచేసి వెయ్యటము యదార్థమన్న సంగతి యథాతథంగా రూపింపజేసిన అతడి జీవితపాయలను తలచుకుంటూ నిట్టూర్పు విడిచేను...

మళ్ళీ ప్రారంభించేడు...

వీళ్ళంతా లక్షలు ఆర్జించి సానివాడలకీ... రాతికట్టడాలకీ... మేనివేషాలకీ ... తగలబెడుతూ కులుకుతున్న వీళ్ళంతా ... ఒక్క బీదవాని గతుల తనమీద వేసుకోలేకుండా వున్నారు... వేసుకోటం అనేది ఒక హైన్యకృత్యంగా భావిస్తున్నారు ... బీదబిక్కాయలై ఆకటి ప్రేవులతో అల్లాడుతూ బట్టకీ తిండికీ అఘోరిస్తూ ... బ్లాక్ మార్కెట్టులో కొనుక్కోలేక అవస్థపడుతూ తిరుగుతూవుంటే నేను లక్షాధికారినై మేడలమీద కూర్చుని యెలా చూడగలను... అందుకే వ్యాపారం మానేసేను ..

నేను నిర్ఘాంతపొయ్యేను... విశ్వనాథం యీలా తయారవుతాడని కలలో కూడా అనుకోలేదు... బీదలన్న అడుక్కుంటున్నవారన్న ఛీదరించుకుని దూరంగాపోయే విశ్వనాథం వాళ్ళకోసం తన వ్యాపారం మానేసేడు...ఇదంతా సాంఘిక దురాచార ఖండనకు ప్రయత్నించిన పత్రికలూ ... రచయితల ప్రచారంవల్లనే జరిగిందని పొంగిపోయేను...

"జ్ఞానశ్రీ"

"బీదల రక్తమాంసాలు పీల్చి ఆర్జించిన ఆర్జనలో కాసీధర్మం చెయ్యటానికి చేతులురావుగాని..వందలాదిగా ఆఫీసర్లకు లంచాలియ్యటానికి వెనుతియ్యరు... యీలా వెనుతియ్యక పోటానికి కారణం తెలుసా!!!

తన స్వార్థాన్ని ప్రజలద్వారా పెంచుకునిపోవటానికే అంటూ చుట్టపాకేసాడు...

సమాజవ్యవస్థను ధనికస్వాములు తమ చేతులలో పెట్టుకుని ఏలా ఆటలాడిస్తున్నది చూపిన ఆతడి నవ్యభావాలకు జోహారులందించేను...

"ఇట్టి అవినీతికార్యాలు పత్రికా ముఖమున చదివి కళ్ళతో చూచి గ్రహించిన నేను వ్యాపారం యెత్తికట్టేనో అప్పటినుంచి నేనొక అనామకుణ్ణయిపోయే నీ సంఘంలో విన్నావా...!!!"

అంటూ నావేపు చూసేను...

హృదయంలోని పరితాపాన్ని...బీదలయందున్న జాలిని, యథారూపంగా వర్ణిస్తున్న విశ్వనాథం అనామకుడెల్లా ఆయేడో నాకేం అర్థం కాలేదు... నేను అడిగేను...

"వ్యాపారం మానేయవచ్చు ... జీవితాన్ని మరోలా సాగించవచ్చు. .అంతమాత్రంచేత యీ సంఘం నిన్నెలా అనామకుణ్ని చేసింది...!!!"

ఈనాప్రశ్న అతడి పూర్వ సన్నివేశాలను జ్ఞాపకం చేసినట్టున్నాయి...ఒక్క నిట్టూర్పువిడిచి యీలా ప్రారంభించేడు...

"నేను ఆవేళ ఉదయమే కొట్టుకు వెళ్లేను... ఒక భిక్షుకరాలు నాకొట్టుకు యెదురుగుండా నిలబడి నావేపు దీనంగా చూస్తున్నాది...ఆమె మాసిపోయిన చీర కట్టుకున్నా తొలియవ్వనపు లేశముకుటచేత చూటానికి అందంగా నేవుంది...అందంకన్న ఆమెలోని దరిద్రమే నన్ను ఆకర్షించింది...జేబులోంచి రూపాయ తీసి ఆమెకు అందించేను...కృతజ్ఞతా సూచకంగా ఓనమస్కారం చేసి వెళ్ళిపోయింది...

భారతభూమిలోని దరిద్ర నారాయణులను ఉద్ధరించలేని ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని యెలా అంటావు...? తగినపని కల్పించి వారి పోషణ పైనివేసుకుంటే రాబడీ దేశానికి కీర్తీ రెండూ ప్రాప్తిస్తాయ్...

కేవలమూ పెట్టుబడి సంస్థలకు తలయొగ్గి హీన మధ్య తరగతులవారిని నలిపివేస్తుందే ప్రభుత్వం ప్రజాప్రభుత్వమేనా...???

ఈవిధంగా నాబుర్ర యేమిటేమిటో ఆలోచిస్తున్నాది... ఇంతలో మా తండ్రి ఆ భిక్షుకరాలిని వెంటబెట్టుకునివచ్చి...

"ఈమెకు ఇంటివద్ద తిండిపెట్టించి వస్తా... కొట్టు జాగ్రత్తగా చూస్తూవుండు..."

అంటూ వెళ్ళిపోయేడు...

నాకు ఆశ్చర్యంవేసింది...కాకికి పైతం చెయ్యి విదల్చని నాతండ్రి ఒక భిక్షుకరాలికి స్వయంగా

సరకునకు, మన్నికకు ఖాడే
సరకులపై ఆధారపడండి.

టైప్‌రైటర్ రిబ్బన్లు : తడి ఆరనివి, చక్కని మన్నిక కలిగేవి.

స్టాంపుపేడ్లు : ఆకర్షణీయమైనవి, తడి ఆరనివి, మన్నికగలవి.

డూప్లికేటర్ సిరాలు : అన్ని యంత్రాలకు సరిపడునవి.

ప్రింటింగు ఇంకులు : అన్ని రంగులలోనూ, అన్ని పనులకు సరిపడునవి.

సిరా పొడర్లు : బ్లూ బ్లాకు, ఎరుపు.

వివరాలకు :

ఖాడే రిబ్బన్ కార్బన్ &
అలైడ్ ఇండస్ట్రీస్

56, సంతూసపేట్, బెంగుళూరు సిటీ.

తిండి పెట్టించడం ... అంతా అయోమయంగా తోచింది...

నాతండ్రే కావచ్చు... అంతమాత్రంచేత నేను అతని కల్మషాన్ని బైట పెట్టకుండా వుండలేను ... నా పెండ్లి సంబంధము త్రోసిపుచ్చినవాడు నాతండ్రి నన్ను అనామకుడిగా మార్చినవాడు నాతండ్రి...

వెంటనే కోట్టు కట్టుకుని ఇంటికి బయలుదేరేను... హృదయంలో చెప్పలేని ఆందోళన యేదో బయలుదేరుతున్నాది... పాదాలు తొట్రుపడుతున్నాయి..

అడుగులో అడుగువేసుకుంటూ గుమ్మం మెట్ల మీద అడుగుపెట్టేను... నా కళ్ళను నేనే నమ్మలేకపోయేను...

నికృష్టమయ జీవితం సాగిస్తూ సంసారం చేస్తున్న ఆ భిక్షుకురాలు మెట్లప్రక్కను చచ్చిపడి వుంది.

శరీరంమీది వస్త్రం చిరిగిపోయివుంది... శరీరం నిండా రక్కులు రక్తమరకలూ కనిపిస్తున్నాయి ... అర్థమైంది... భాయ్ నాకు అంతా అర్థమైంది... ఆమె శీలాన్ని ప్రాణాన్నిగొన్న నాతండ్రి నాకంటికి ఘోరరాక్షసుడిలా కనిపించేడు. వెంటనే పోలీసు వాళ్ళకు కబురుచెప్పేను... వాళ్ళు యిల్లు చుట్టి వేసి జేబులునింపుకుని నన్నే ఖైదీగా గొనిపోయేరు...

తండ్రిచేసిన పాపాన్ని కొడుకునై పుట్టినందుకు నేను పదునెనిమిది సంవత్సరాలు అనుభవించవలసినదే. కాని... నా మెదడు సరిగా పనిచెయ్యలేదు... పిచ్చివాడిననే సర్టిఫికేట్ నాకిచ్చి అనామకునిగా యీ మహాప్రపంచంలో విడిచిపెట్టేడు...

రక్తమాంసము పంచి పుట్టించిన తండ్రి తన స్వార్థంకోసం నామీద నేరాన్నిమోపి నన్నొక అనామకునిగా చేసి విడిచిపెట్టేడు...

నాకు యిప్పుడు గృహంలో స్థానంలేదు... సంఘంలో వుంటానికి తాహతులేదు ... వివాహం చేసుకోటానికి తాహతులేదు... జీవించటానికి ధనం లేదు... కట్టడానికి గుడ్డలేదు... మరి యీ జీవితాన్ని యెలా సాగించమంటావు...???

అంటూ లేచేడు... నేనన్నాను...

"పోనీ నాసహాయం పొంది జీవించకూడదూ?"

దానికి అతడు ఓ పెద్దనవ్వు నవ్వి.

"సమాజానికి పనికిరాక అనామకున్ని అయిన నాకు సహాయంచేసి నువ్వుకూడా ఎందుకు అనామకుడివై పోతావు? అదిగాక విరక్తిలోపడ్డ మానవుడు రక్తిని యేనాడూ అనుభవించలేడు... ఒక్కటి మాత్రము మరచిపోకు ... సత్యంకోసం... జీవిత త్యాగం చేసిన యీ అనామకున్ని మాత్రం మరిచిపోకు అంటూ వెళ్ళిపోయేడు...

లేచి జీవిత వ్యవహారంలోని భిన్న వ్యక్తుల మనస్తత్వాలు తలచుకుంటూ ఇంటికి దారితీసేను...


ఒక సరికొత్త మాసపత్రిక

శృంగార గాథల పత్రిక !

# మదన

యదార్థ ప్రణయగాథల మాసపత్రిక

తెలుగు పత్రికాలోకంలో ఇంతవరకూ ఈ ఫక్కీలో యేదీ వెలువడలేదు. సజీవ ఛాయా చిత్రాలతో, ప్రణయ గాథలతో తొలిసంచిక జూలై 1 వ తేదీకే వస్తుంది.

ఎడిటర్ : మధుమూర్తి

విడి సంచిక 4 అణాలు. సంవత్సర చందా 4 రూ॥ లు (ప్రత్యేక సంచికతో సహా) ఏజెంట్లు 5 రూపాయలు డిపాజిట్టు కట్టాలి. 25 % కమిషన్ యివ్వబడుతుంది. వివరాలకు నేడే వ్రాయండి.

మేనేజర్ :

"మదన"

28, వెంకటరంగంపిళ్లె వీధి, మద్రాసు-5.